**వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ**

# కంటి వెలుగు

''నివారించదగు అంధత్వ రహిత తెలంగాణ'' దిశగా, ''**కంటి వెలుగు**'' అనే పేరుతో రాష్ట్ర జనాభాకు వర్తింపు చేసేలా విశ్వజనీయ కంటి స్కీనింగ్‌ను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమం 15-08-2018 తేదీన ప్రారంభవమవుతుంది.

1. కంటి వెలుగు లక్ష్యాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

   (i) రాష్ట్రంలోని పౌరులందరికి కంటి స్క్రీనింగ్, విజన్ పరీక్షను నిర్వహించడం ;

   (ii) కంటి అద్దాలను ఉచితంగా సమకూర్చడం ;

   (iii) సర్జరీలు, ఇతర చికిత్సలను ఉచితంగా ఏర్పాటు చేయడం ;

   (iv) సాధారణ కంటి వ్యాధులకు మందులను సమకూర్చడం ;

   (v) హానికరమైన కంటి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం.

2. జిల్లా స్థాయిలో ఈ క్రింది సన్నాద్ధక కార్యకలాపాలను చేపట్టడమవుతున్నది.

   (i) గ్రామీణ ప్రాంతాలలో పిహెచ్‌సి వారీగా జిహెచ్‌ఎంసి ప్రాంతం, ఇతర పట్టణ ప్రాంతాలలో వార్డువారీగా శిబిరాలను నిర్వహించడమవుతుంది.

   (ii) ప్రతి శిబిరంలో ఒక వైద్యాధికారి, ఆఫ్టోమెట్రిస్ట్, ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆషాలు వంటి 6-8 మంది సహాయక సిబ్బంది బృందంగా పని చేస్తారు. ప్రతి బృందానికి ఒక పూర్తి కాలిక వాహనాన్ని ఇవ్వడమవుతుంది.

   (iii) ఒక శిబిరంలో ఒక రోజు గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 250 మంది, పట్టణ ప్రాంతాలలో 300 మంది స్క్రీన్ చేయాల్సి ఉంటుందని ఆశించడమయింది. ఇందులో దాదాపుగా 40 శాతం మందికి చికిత్స అవసరమవుతుంది.

   (iv) వైద్యాధికారి, ఆప్టోమెట్రిస్ట్ పేర్లతో పాటు శిబిరం షెడ్యూల్స్ (సందర్శనల గ్రామం వారీ తేదీలు) రూపొందించడమయింది.

(v) అత్యవసర కేసులలో4-6 మంది వైదాయధికారులు, ఆప్టోమెట్రిస్ట్‌ల వినియోగం కోసం ప్రతి జిల్లాకి ఒక బఫర్ బృందం ఉంటుంది.

(vi) 940 మంది వైద్యాధికారులు, 1000 మంది ఆప్టోమెట్రిస్ట్‌లు, దాదాపు 8000 మంది సహాయక సిబ్బందిలో మొత్తం 799 బృందాలు ఏర్పాటు చేయడమయింది. సిబ్బంది అందరికి శిక్షణను ఇవ్వడమయింది.

(vii) శిబిరాలకు సిబ్బందిని నియమించేటప్పుడు, ప్రతి పిహెచ్‌సికి కనీసం ఒక వైద్యాధికారి ఉండేలా, పిహెచ్‌సి సాధారణ పనితీరు ప్రభావితం కాకుండా చూడటం జరిగింది.

3. పాఠశాలలు/ సామాజిక భవనాలు/ జిపి భవనాలు/ ఏదేని ఇతర ప్రభుత్వ భవనాలు వంటి పక్కా భవనంలో శిబిరం ఉంటుంది.

4. ముందస్తుగా శిబిరం గురించి ప్రజలు తెలుసుకునేందుకు, అధిక సంఖ్యలో ప్రజలు శిబిరాలకు వచ్చేలా చూడటానికి సందర్శన షెడ్యూల్ గురించి విస్తృత ప్రచారాన్ని చేయడమవుతుంది.

5. శిబిరాలలో ఈ క్రింద పేర్కొన్న చెక్‌ఆఫ్‌లు, సేవలను సమకూర్చడమవుతుంది.

(i) కంటి ఛార్ట్ (స్నెల్లన్) సహాయంతో ప్రాథమిక కంటి పరీక్ష (అన్‌ఎయిడెడ్ విజువల్ ఆక్యూటీ)

(ii) సవివరమైన కంటి పరీక్ష (ఆబ్జెక్టివ్ రిఫ్రాక్షన్ & సబ్జెక్టివ్ రిఫ్రాక్షన్)

(iii) కంటి సమస్యలు, కంటి అద్దాల కోసం మందుల పంపిణీ

(iv) ఫాలోఅప్ చికిత్సలు, సర్జరీల కోసం గుర్తించిన ఆసుపత్రులకు కేసులను రిఫర్ చేయడం.

సాధారణ రిఫ్రాక్టివ్ దోష దిద్దుబాట్లకు, అదే తేదీన క్యాంప్‌లోనే రీడింగ్ గ్లాసెస్‌ను ఇవ్వడమవుతుంది. ప్రిస్క్రిప్షన్ ప్రకారం కంటి అద్దాలను తయారు చేయాల్సి ఉన్నందున, ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలను 3-4 వారాల తరువాత ఇవ్వడమవుతుంది.

తదుపరి సంరక్షణ, శస్త్ర చికిత్సలు అవసరమైన రోగులకు గుర్తించిన ద్వితీయ మరియు తృతీయ శ్రేణి ఆసుపత్రులలో ఉచితంగా చికిత్సను అందించడమవుతుంది. సుమారు 114 ప్రభుత్వ/ ప్రయివేటు/ ఎన్‌జిఓ ఆసుపత్రులను గుర్తించడమయింది.

6. ఈ ప్రయోజనం కోసం అభివృద్ధి చేసిన కస్టమైజ్డ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషను సహాయంతో కంటి అద్దాల పంపిణి, ఫాలో అప్ సర్జరీలతో సహా స్క్రీనింగ్ మొత్తం కార్యక్రమాన్ని చేయడమవుతుంది. దిగువ చూసినటువంటి సమాగ్రి/ పరికరాలను సేకరించి, ప్రతీ శిబిరంలో నియోగించడానికి జిల్లాలకు పంపడమవుతుంది.

| | |
|---|---|
| ఎ) ట్రయల్ లెన్స్ సెట్స్ | ఎఫ్) మెడిసిన్స్ |
| బి) ఆటో-రిఫ్రాక్టర్ | జి) రెండు టాబ్లెట్ సిసాలు |
| సి) విజన్/స్నెల్లన్స్ ఛార్టులు | హెచ్) టేపు |
| డి) స్పెక్టాకల్స్ | ఐ) టార్చ్ |
| ఇ) మిర్రర్స్ | జె) ఐఇసి సామాగ్రి |

8. అవసరమైన బడ్జెటును విడుదల చేయాలని కలెక్టర్లందరినీ కోరడమయింది.

9. 30 జిల్లా ప్రధాన కార్యస్థానాల ఆసుపత్రులలోని ఆప్తమాలజి శాఖలను, హైదరాబాదులోని సరోజినిదేవి కంటి ఆసుపత్రి, వరంగల్లులోని ప్రాంతీయ కంటి ఆసుపత్రిని కూడా పటిష్టపరచడమవుతున్నది.

10. ప్రజా ప్రతినిధులందరినీ ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని గౌరవ ముఖ్యమంత్రిగారు కోరారు. వాళ్లు పాల్గొనడం ఈ కార్యక్రమ విజయానికి కీలకంగా ఉంటుంది. గౌరవ ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, జెడ్‌పిసి మరియు మునిసిపాలిటీల ఛైర్మన్‌లు, మేయర్లు,

ప్రభుత్వ కార్పోరేషన్ల ఛైర్మన్‌లు, జిడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు వంటి ప్రజా ప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించడమవుతుంది.

11. సమన్వయం మరియు మద్దతు మున్నగువాటి కోసం జిల్లా, మండల స్థాయిలో ప్రధాన శాఖలను చేర్చాలని జిల్లా కలెక్టర్లను కోరడమయింది.

12. ''నివారించదగు అంధత్వ రహిత రాష్ట్రాన్ని'' సాధించడంలో ఈ కార్యక్రమం గొప్ప ప్రభావం చూపుతుందని ఆశించడమయింది. కార్యక్రమంలో వర్తింపయ్యే అంచనాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | |
|---|---|
| వర్తింపయ్యే మొత్తం జనాభా | 350.00 లక్షలు |
| పంపిణీ చేయాలని అంచనా వేసిన కంటి అద్దాల సంఖ్య | 40.00 లక్షలు |
| ప్రధమ శ్రేణి సంరక్షణను అందించాలని అంచనావేసిన ప్రజల సంఖ్య | 50.00 లక్షలు |
| ద్వితీయ శ్రేణి సంరక్షణను అందించాలని అంచనావేసిన ప్రజల సంఖ్య | 2.6 లక్షలు |
| తృతీయ శ్రేణి సంరక్షణను అందించాలని అంచనావేసిన ప్రజల సంఖ్య | 0.15 లక్షలు |

**ఎ. శాంతికుమారి**

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి**